
# పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



5 లో




# మనం



## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు





శనివారం | 21 | మార్చి | 2026 | పేజీలు: 8


# స్వయం ఉపాధితో ఉన్నత శిఖరాలు

- సాంకేతికత చేయూతతో ఆర్థికంగా ఎదగాలి
- మహిళలను ప్రోత్సహించడంలో అలీప్ కీలక భాగస్వామ్యం
- జిల్లాలో రైజ్ కేంద్రం ద్వారా ఔత్సాహికులకు ప్రోత్సాహం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

స్వయం ఉపాధి.. వ్యక్తిగత స్వావలంబన, ఆర్థిక స్వేచ్ఛకు, సమాజ అభివృద్ధికి కీలక మార్గమని.. సొంతంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం ద్వారా మహిళలు తమ ప్రతిభను వెలికితీసి, ఉన్నతంగా ఎదిగేందుకు పెద్ద ఎత్తున అవకాశముంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ల అభివృద్ధి లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ లేడీ ఆంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలీప్) వి కార్ట్ ఎగ్జిబిషన్, భాగస్వాముల సదస్సు శుక్రవారం విజయవాడలోని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ అండ్ కేటరింగ్లో ప్రారంభమైంది.

-విజయవాడ, మనంబ్యూరో









వివరాలు మెయిన్‌లో...

# పుకార్లు నమ్మెద్దు..





వివరాలు మెయిన్‌లో...

- ప్రజలు గ్యాస్ కోసం భయాందోళన చెందాల్సిన అవసరం లేదు
- గృహ అవసరాల గ్యాస్ పక్కదారి పట్టకుండా చర్యలు
- వాణిజ్య అవసరాలకు ప్రాధాన్యతల ప్రకారం సరఫరా
- ఏజెన్సీల పెండింగ్ సరఫరాలు, అనుమానిత లావాదేవీలపై నిఘా
- ఆయిల్ కంపెనీల్లో గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయి
- 6 నుంచి 9 ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటున్నాం
- ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

-విజయవాడ, మనంప్రతినిధి



# సంస్కృతి, సాంప్రదాయలు కాపాడుకోవాలి

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

4 లో

# ప్రజా సౌకర్యమే నా ప్రాధాన్యత



వివరాలు మెయిన్‌లో...

వియంసి స్పెషల్ ఆఫీసర్ డా. జి. లక్ష్మీశా

## ఘనంగా శోభన్ బాబు వర్ధంతి వేడుకలు



**గాంధీనగర్, మార్చి 20 మనం న్యూస్ః** నట భూషణ్ శోభన్ బాబు18వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయవాడ శోభన్ సర్కిల్ వద్ద స్టేట్ వైడ్ శోభన్ సిండికేట్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కళ్లేపల్లి మధుసూధనరాజు, డాక్టర్ దారా సత్యనారాయణ ఆధ్వర్యంలో అందాల నటుడు శోభన్ బాబు వర్ధంతి కార్యక్రమాన్ని అభిమానుల మధ్యన ఘనంగా నివాళులు అర్పించారు,శోభన్ విగ్రహానికి పూల మాలలు వేసి, పేదలకు మిఠాయి పంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏపీ ఎన్ జి వో స్ ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ బండి వెంకట రమణ , కళ్లేపల్లి మధుసూదన్ రాజు, ధార సత్యం మాట్లాడుతూ అభిమానుల గుండెల్లో చెరగని అందాల నటుడు ముద్ర వేసుకొని, నేటికీ అందాల నటుడు గానే మిగిలారని చెప్పారు. చని పోయి 18 సంవత్సరాలయినా నేటికీ పలు సేవా కార్యక్రమాలు చెయ్యటం అభినందించ దగ్గ విషయం అన్నారు, అధ్యక్ష, కార్యదర్శులు మధుసూధనరాజు, ధారా సత్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి కి ఉదయించి ఉగాది కి అస్తమించి శోభన్ జీవితం ఎప్పటికీ పండుగేనని, మరిచిపోలేని విధంగా అభిమానుల గుండెల్లో నిలిచారని, ఈ సెంటర్ కీ శోభన్ బాబు సర్కిల్ గా నామకరణం చేయమని ప్రభత్వాని కోరామని, ఇంకా పలు సేవా కార్యక్రమాలు స్టేట్ వైడ్ శోభన్ సిండికేట్ సంస్థ ద్వారా చెయ్యబోతామని, చేస్తామని, క్రమశిక్షణ కు మారు పేరని శోభన్ అభిమానులని గర్వం గా చెప్పుకుంట ఎన్నామన్నారు. ఈ కార్యక్రమం లో జి. ప్రభాకర్. కె.జగన్ మోహన్ రావు, ఆర్టిస్ట్ వెంకటేశ్వర రావు, నాగేశ్వరావు (గుంటూరు ), ఆంజనేయులు, ఏం. శ్రీనివాసరావు , కాశీబోట్ల వెంకటేశ్వర్లు, రైల్వే త్రినాధ్, హేమంత్ రైల్వే లైన్స్ ఎలక్ట్రీషియన్ రామకృష్ణ, ప్రభల శ్రీనివాస్, జయ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ హయాంలోనే రేషన్ మాపియా



- **టీడీపీ నాయకుడు పరిటాల రాము**

**కంచికచర్ల, మార్చి 20( మనం న్యూస్ )ః** గత వైసిపి ప్రభుత్వం హయాంలోనే రేషన్ మాఫియాకు బీజాలు పడ్డాయని టిడిపి బీసీ సెల్ నాయకుడు పరిటాల కోటేశ్వరరావు (రాము) ఆరోపించారు. మండల పరిధిలోని కీసర గ్రామంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో రాము మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలోనే కాకినాడ జిల్లాకు చెందిన అప్పటి వైసీపీ ఎమ్మెల్యే మాఫియాకు రేషన్ డాన్ గా పేరొందరన్నార. ఆయనకు అండగా ఆయా నియోజకవర్గాల్లోని వైసీపీ ఎమ్మెల్యేలు రేషన్ మాఫియాను పెంచి పోషించారని ఆయన ఆరోపించారు. నందిగామ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పాత్ర కూడా ఉందన్నారు. కీసర గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు వేల్పుల రమేష్ రేషన్ మాఫియా టీడీపీ హయాంలోనే జరుగుతుందని చెప్పడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. మా పార్టీకి చెందిన నాయకుల పై బురద చల్లేందుకు రమేష్ ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా కీసర గ్రామంలో జగనన్న కాలనీల పేరున ఇచ్చిన స్థలాలను ఎందుకు పనికిరానిచోట ఎస్సీలకు రమేష్ సారధ్యంలోనే అప్పటి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పంపిణీ చేశారని చెప్పారు. వారికిచ్చిన స్థలాలు నివాస యోగ్యంగా లేకపోవడంతో వారు అమ్ముకున్నారని దానికి కూడా మా నాయకుడిని బాధ్యుడిని చేస్తూ రమేష్ మాట్లాడుతూ కృష్ణుడు పేరును కూడా ప్రస్థావించారు. మా నాయకుడు గురించి, కృష్ణుడి పేరుని తీసుకువచ్చినందుకు రమేష్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సేనాని అడుగుజాడల్లో....జనసైనికులు...



**వీరులపాడు మార్చి 20 (మనం న్యూస్ )ః** వీరులపాడు మండలం నరసింహారావు పాలెం గ్రామంలో గురువారం పరాభవ సావంత్సర ఉగాది పండుగ రోజున ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు మరియు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి,జనసేన సీనియర్ నాయకులు బొమ్మిశెట్టి భాస్కరావు ఆధ్వర్యంలో నరసింహారావు పాలెం గ్రామంలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఉన్న ఏ పని చేసుకోలేని స్థితిలో ఉండి మంచం మీద నుండి కదలలేని స్థితిలో ఉన్నటువంటి 10 మంది కుటుంబాలను గమనించి గ్రామ జనసేన నాయకులు ఒక్కో కుటుంబానికి 3000 రూపాయలు చొప్పున 10 మంది కుటుంబాలకు 30 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు మానవసేవే మాధవసేవ గా అందరికీ ఈ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు బోయిన శ్రీనివాస్ బోయిన వెంకట స్వామి షేక్ రహీంతుల్లా పగడాల రాధాకృష్ణ బొమ్మిశెట్టి లక్ష్మణ్ శ్రీలంశెట్టి కృష్ణ చక్కా రామారావు పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పలు ఆలయాలలో శ్రీ పరాభావ నామ ఉగాది వేడుకలు




**వీరులపాడు, మార్చి 20, మనం న్యూస్ః** తెలుగు రాష్ట్ర ప్రజలకు ముఖ్యమైన పండగలలో ప్రాముఖ్యతను సంతరించుకున్న పండుగ ఉగాది పండుగ ఒకటి అని చెప్పవచ్చు వీరులపాడు మండల పరిధిలోనిశ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు గురువారం రోజున అత్యంత ఘనంగా ప్రజలు నిర్వహించారు. మండల పరిధిలోనే ఉన్న పలు ఆలయాలను ఆలయ అర్చకులు ఉగాది పంచాంగాన్ని చదివి ప్రజలకు వినిపించడం జరిగినది. ఉగాది పండుగ గురువారం రావడం చేత ఉదయం అమావాస్య కారణం చేత కొంచెం ఆలస్యంగా ఆలయాలు తెరవడంతో భక్తులు పూరప్రజలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో శుక్ల పక్షం పాడ్యమి తిథి రోజున ఉగాది పండుగ జరుపుకుంటారు. ఉగాది అంటే యుగానికి ఆరంభం అని అర్థం. యుగం+ఆది= యుగాది. ఉగాది పచ్చడిలో వేసే బెల్లం ఆనందానికి, పచ్చిమిర్చి కష్టానికి, వేప పువ్వు విషాదానికి, మామిడి మాధుర్యానికి, ఉప్పు భయానికి, చింతపండు ఆరోగ్యానికి ప్రతీకలుగా పండితులు చెబుతుంటారు. . కొత్త తెలుగు సంవత్సరం లో గ్రహస్థితులు, పాడిపంటలు, రాశి ఫలాలు, ఆదాయ వ్యయాలు, కొత్త ఏడాది అనుకూలతలు, ప్రతికూలతలు, వర్షాలు వంటి భవిష్యత్తుకు సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకోవచ్చును అన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**మైలవరం మార్చి 20 మనం న్యూస్ః** స్థానిక మండలం వెల్వడం గ్రామంలో లకిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నతపాఠ శాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి10 వ తరగతి వరకు చదువు కొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో ఉగాది పండుగ రోజు వెల్వడం మెయిన్ సెంటర్, లకిరెడ్డి హనిమిరెడ్డి కచేరి చావిడి నందు మంచి నీటి చలివేంద్రం ను ప్రవాస భారతీయులు లకిరెడ్డి చిన్న పుల్లారెడ్డి(యు ఎస్ ఏ) ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ శీలం వెంకట రెడ్డి, గ్రామ పెద్దలు లకిరెడ్డి సత్యం రెడ్డి, కడప వీరాంజనేయ రెడ్డి, తోట తిరుపతి రావు, పూర్వపు విద్యార్థి సంఘం తరుపున ఆనం వెంకటేశ్వర రావు, తాళ్లూరి మురళి, కాటయ్య మొదలగు వారు పాల్గొన్నారు. పూర్వపు విద్యార్థి సంఘం ముందు ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాభివృదికి కుడా తోడ్పాటును అందిస్తామని సంఘ ప్రతినిధి గూడూరు నాగి రెడ్డి తెలిపారు. వెల్వడం మెయిన్ సెంటర్ నందు మంచి నీటి చలివేంద్రం ను ఏర్పాటు చేయడంపట్ల గ్రామస్థులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు పూర్వపు విద్యార్థి సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉస్తాద్ భగత్ సింగ్ సంబరాలు

**మైలవరం మార్చి 20 మనం న్యూస్:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా విజయోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు చేసుకున్న కూటమి నాయకులు.




## కల్చరల్ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన మేషపం

**మైలవరం మార్చి 20 మనం న్యూస్ః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని మరియు నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో, కల్చరల్ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన మిత్రుడు మేషపం బాబురావు కి, పార్టీ శ్రేణులు, పెద్దలు మరియు తెలుగు యువత, హార్దిక అభినందనలు, శుభాకాంక్షలు తెలియ చేసారు.



## నవీన్ కుమార్ నవూరికి డాక్టరేట్

**మంగళగిరి,మార్చి, 20,(మనం న్యూస్):** మంగళగిరి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ నవూరి కి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టా లభించింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టర్ సి.వి.పి.ఆర్. ప్రసాద్ పర్యవేక్షణలో నవీన్ కుమార్ నవూరి తన పరిశోధనను పూర్తి చేశారు. హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ ఫ్రేమ్వర్క్ ఫర్ ఆప్టిమైజ్డ్ ప్రోడక్ట్ రికమెండేషన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గుర్తింపుగా ఆచార్య నాగార్జున



విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ (పీహెచ్.డి) పట్టాను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా నవీన్ కుమార్ నవూరి తనకు మార్గదర్శకత్వం అందించిన డాక్టర్ సి.వి.పి.ఆర్. ప్రసాద్ కి, అలాగే విభాగాధిపతి మరియు ఉపకులపతి కె. గంగాధర్ కి, విశ్వవిద్యాలయ అధ్యాపకులకు మరియు సహాయక సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# బకాయిల విడుదలపై హర్షం



- **చంద్రబాబుకు 'సబ్కా' కృతజ్ఞతలు**

మంగళగిరి,మార్చి,20,(మనం న్యూస్): రాష్ట్రంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న మున్సిపల్, రోడ్లు మరియు భవనాల కాంట్రాక్టర్ల బిల్లులను విడుదల చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి 'సబ్కా' (ఖిఅఆఇఅ) అసోసియేషన్ అభినందనలు తెలిపింది. శుక్రవారం సాయంత్రం అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర సమన్వయకర్త కూచిపూడి శివకుమార్ మాట్లాడారు. ఉగాది పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎవరూ ఊహించని విధంగా రూ. 2,000 కోట్ల బకాయిలను విడుదల చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ల ఇబ్బందులను గుర్తించి నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మరియు మంత్రి నారా లోకేష్ కు అసోసియేషన్ తరఫున ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే క్రమంలో ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా పది రోజుల సమయం ఉన్నందున.. పెండింగ్లో ఉన్న జేజేయం (ఒ.ఒ.ఐ), నాబార్డ్ మరియు ఇతర స్టేట్, సెంట్రల్ గ్రాంట్స్ నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా నిరాశలో ఉన్న మిగిలిన కాంట్రాక్టర్లకు కూడా న్యాయం జరుగుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్కా రాష్ట్ర కమిటీ కోశాధికారి ఎన్. అప్పారావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.ఎల్.ఎన్. రమేష్, డిప్యూటీ కోఆర్డినేటర్ కె. శ్రీనివాసరావు, అధ్యక్షుడు సాయి మండవ, గుంటూరు-ప్రకాశం జిల్లాల అధ్యక్షుడు కె. వెంకట్రావు పాల్గొన్నారు.

# యుద్ధాన్ని ఆపాలి, గ్యాస్ సరఫరాను కొరత లేకుండా పునరుద్దించాలి

- **యుద్ధానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు పోరాడాలి**
- **ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె ఉమా మహేశ్వర రావు**



తాడేపల్లి,మార్చి,20,(మనం న్యూస్): గత 15 రోజులుగా అగ్రరాజ్యమైన అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు నిరంకుశత్వంగా ఇరాన్ పై యుద్ధం చేయడాన్ని ఆపాలని, కొరత లేకుండా గ్యాస్ సరఫరాను ప్రజలకు అందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామ సచివాలయం వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ తో జరిగిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం వలన సామాన్య ప్రజానీకానికి గ్యాస్ కొరత ఏర్పడిందని అన్నారు. దేశంలో గ్యాస్ కొరతలేదని కేంద్ర రాష్ట్రాలు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఈ గ్యాస్ కొరత కారణంగా ఇప్పటికే పలు గ్రామాలలో, పట్టణాలలో హోటల్లు మూతపడి, వందలాది కార్మికులు ఉపాధులు కోల్పోయే పరిస్థితి దాపురించింది అన్నారు. సామాన్య ప్రజానీకం గ్యాస్ బుకింగ్ చేసుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. వంటలు చేసే కార్మికులు, క్యాటరింగ్ కార్మికులు వేలాదిమంది గ్యాస్ కొరత కారణంగా పనులు కోల్పోయారని అన్నారు. పెళ్లిళ్ల సీజన్ సమయంలో వాణిజ్య అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లు దొరక్క ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై యుద్ధాన్ని ఆపివేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. గ్యాస్ కొరతతో నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి, సామాన్య ప్రజానీకం పై ప్రభావం చూపుతాయని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు గ్యాస్ కొరత కారణంగా విధులు నిర్వహించేందుకు ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. హోటల్స్ మూతపడిన చోట అల్పాహారాన్ని, మంచినీటిని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వమే ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రెండు వారాలకు పైగా సామాన్య, మధ్యతరగతి ప్రజలు గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే యుద్ధాన్ని ఆపాలని, పేద వర్గాలపై గ్యాస్ ప్రభావం పడి, నిత్యవసర వస్తువుల ధరలు పెరగకుండా అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తాడేపల్లి మండల అధ్యక్షులు మేకల డేవిడ్, మున్సిపల్ కార్మికులు టి కృష్ణ తులసి, జోజి బాబు, కోటేశ్వరి, ప్రసాద్, ఇస్సాక్, వెంకాయమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన పంటలకు
# నష్టపరిహారం అందించాలి




**వైయస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు**

జగ్గయ్యపేట మార్చి 20 మనం న్యూస్: బుధవారం కురిసిన అకాల వర్షాలకు, తీవ్రమైన పెనుగాలులకు దెబ్బతిన్న పంటల నష్టపరిహారం ఇవ్వాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ చిన్న , మరియు రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి జగ్గయ్యపేట తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈ నెల 18వ తేది బుధవారం సాయంత్రం జగ్గయ్యపేట మండలం మరియు చుట్టుపక్కల మండలాలలో విపరీతమైన వర్షంతో కూడిన ఈదురు గాలులు పంటలకు తీవ్ర నష్టం కలిగిందని అన్నారు. ఈ ప్రభావం వలన మండలంలోని రైతులు ముఖ్యంగా మొక్కజొన్న, వరి, మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కొద్దిరోజులలో వరి చేతికొస్తుందని, కోతకు సిద్ధమైన రైతులు అకాల వర్షంతో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని వడ్లు రాలిపోయి వట్టి కంకులు మాత్రమే పొలంలో మిగిలాయి. వడ్లు మొత్తం కూడా పొలంలో రాలి ఈ గాలులు రైతుకు ఆవేదనను మిగిల్చాయి అన్నారు. అలానే మొక్కజొన్న మొత్తం కూడా వరిగి భూమి మట్టం అయింది. పాలపొట్ట దశలో ఉన్న మొక్కజొన్న పూర్తిగా నాశనం అయింది. అలానే చేతికంది వచ్చిన పంట కూడా వర్షం, గాలి వలన సగం దిగుబడి తగ్గి రైతులు కోలుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. మిర్చి రైతులు కళ్ళాలలో ఆరబోసిన కాయ తడపటం, అలానే పొలంలో కోయని కాయ రాలిపోవటం. ఈ విధంగా మిర్చి రైతులు కూడా నష్టపోయారు అన్నారు. కావున మేము రైతు పక్షాన ప్రభుత్వం వెంటనే రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా ఎన్యూమరేషన్ చేయించి, నష్టపోయిన రైతులను పంటలను గుర్తించి వారిని నష్టపరిహారం మొక్కజొన్న, వరి రైతులకు ఎకరాకు రూ.50,000/ఇచ్చి రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**మొక్కజొన్న కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

ప్రభుత్వం తక్షణం మార్కెఫెడ్ ద్వారా మొక్కజొన్నను కనీస మద్దతు ధర రూ.2400/- కు కొనుగోలు చేయాలని రైతుల పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మొక్కజొన్న ప్రస్తుతం మార్కెట్లో కేవలం రూ.1500/- కు మాత్రమే దళారీలు రైతుల దగ్గర కొంటున్నారు. రైతులు ఇప్పటికే చేతికి వచ్చిన మొక్కజొన్నను భద్రపరుచుకొనే స్థలం లేక కొందరు, అప్పుల బాధతో కొందరు దళారీలకు తెగనమ్ముకొంటున్నారని మార్కెట్లో కనీస మద్దతు ధర రూ.2400/- లభించక పోవటం వలన రైతులకు క్వింటాకు సుమారుగా రూ.1000/- నష్టం వస్తుంద నీ తెలిపారు. కావున మొక్కజొన్న రైతులను వారి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వెంటనే మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోపట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, జిల్లా పంచాయతీ కార్యదర్శి శీలం మంగారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి ప్రభు, పట్టణ మున్సిపల్ వింగ్ అన్నేపాక మురళి, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు సయ్యద్ అలీ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి పరిధిలో కోడిపందాల శిబిరంపై దాడి

**నిర్వాహకుడు సహా పోలీసుల అదుపులో ఆరుగురు**





తాడేపల్లి,మార్చి,20,(మనం న్యూస్): తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇప్పటం గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న కోడిపందాలపై టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిర్వాహకుడు సహా ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు...పోలీసుల సమాచారం మేరకు, రైల్వే ట్రాక్ పక్కన ఉన్న మర్రిచెట్టు క్రింద కోడిపందాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో ఎస్పీ సీఐ-1కు తెలియజేయగా టాస్క్ ఫోర్స్ సీఐ ఆదేశాల మేరకు తాడేపల్లి పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలంపై ఆకస్మికంగా దాడి చేశారు.దాడి సందర్భంగా నులకపేటకు సంబంధించిన వ్యక్తి , ఆత్మకూరు సంబంధించిన వ్యక్తి వాళ్ళ ఆధ్వర్యంలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో రెండు పందెం కోడులు, ఆరుగురు వ్యక్తులు, ఆరు సెల్ఫోన్లు, తొమ్మిది టూ వీలర్లు, రూ.9,450 నగదు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిని స్వాధీనం చేసిన వస్తువులను తదుపరి విచారణ నిమిత్తం తాడేపల్లి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఘనంగా కంచికచర్ల మాజీ సర్పంచ్‌ల వర్ధంతి



కంచికచర్ల, మార్చి 20(మనం న్యూస్ ): కంచికచర్ల మాజీ సర్పంచ్ లు కాలవ సీతారామయ్య, వేమా నరసింహారావుల వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నెహ్రూ సెంటర్ లోని కాలవ సీతారామయ్య,వేమా నరసింహారావు విగ్రహాలకు వారి కుమారులు కాలవ నాగేశ్వరరావు, వాసుదేవరావు, జనార్ధనరావు మాజీ సర్పంచ్ దేవిరెడ్డి శివరాధాకుమారిలు పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వాటికి సమీపంలో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ, వైఎస్ రాజశేఖరరెడ్డి, వంగవీటి రంగా విగ్రహాలకు పూలదండలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాలవ వెంకటేశ్వరరావు (పెద్దబాబు),కంచికచర్ల గంగిరెడ్డి రంగారావు,జనసేన నాయకుడు దేవిరెడ్డి శ్రీనివాసరావు, సూదుల మురహరి,ఆకుల రామారావు శింగరపు శ్రీనివాసరావు, మంగినేని ఏడుకొండలు, ప్రసాద్, కొఠారి రవిబాబు,మురిమురి పాండు,దాసరి రాంబాబు,శింగసెట్టి సురేష్ వెలగలేటి బాబు, గ్రంధి వెంకటేశ్వరరావు,వేమా శివకోటి,పుల్లగూర దుర్గారావు, కాలవ సీతారామాంజనేయులు, ఉప్పు స్వామి ,దాసరి రాజా,కొత్త శ్రీను పాల్గొన్నారు.

# బజాజ్ గోల్డ్ లోన్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న లంక

మైలవరం మార్చి 20 మనం న్యూస్ః స్థానిక మండలం లోని గూడవల్లి అపార్ట్మెంట్ నందు నూతన బజాజ్ గోల్ లోన్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్, ఈ కార్యక్రమం లో చంద్రుగూడెం బ్యాంక్ సొసైటీ చైర్మన్ రోషాలు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జల్లి కృష్ణ, కోడి రెక్కల వెంకయ్య, జి రమణ, తమ్మిన శ్రీకాంత్ (శ్రీకాంత్ రెడిమేడ్ డ్రెస్సెస్), పరికల సాంబయ్య, తాతా శీను, మైక్



బాబురావు, సభావతి సాంబశివరావు, షేక్ మమ్ము, తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంట పొలాలను
# పరిశీలించిన ఎమ్మెల్యే



జగ్గయ్యపేట, మార్చి 20 మనం న్యూస్ః గాలులు వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పరిశీలించారు. ఇటీవల వచ్చిన భారీ గాలులు, వర్షాల కారణంగా జగ్గయ్యపేట మండలంలోని పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం జగ్గయ్యపేట మండలంలోని గండ్రాయి, మల్కాపురం గ్రామాలలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వ్యవసాయ అధికారులతో పాటు రైతులు, రైతు సంఘాల నాయకులు మరియు కూటమి నాయకులతో కలిసి ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున అందాల్సిన పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అండగా నిలుస్తూ, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కృష్ణ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ యానాల గోపీచంద్, మేడూరి రమేష్, పల్లెబొయిన నాగరాజు,శీతల శ్రీను, అత్తులూరి కృష్ణ, గంగవరపు వెంకటేశ్వరరావు, పూసపాటి యలమంద మరియు స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కురగల్లులో చలివేంద్రం ప్రారంభం

మంగళగిరి,మార్చి,20,(మనం న్యూస్)ః వేసవి తాపం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు కురగల్లు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచాయతీ అభివృద్ధి అధికారి ధూళిపాళ శేఖర్ మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ తోట రామారావు ఇతర పార్టీ నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి శేఖర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా త్వరలోనే గ్రామపంచాయతీ లేదా స్వచ్ఛంద సంస్థల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించి ప్రస్తుతం స్థల అన్వేషణ జరుగుతోందని, త్వరలోనే ప్లాంట్ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్ ద్వారా కాయిన్ సిస్టమ్ పద్ధతిలో కేవలం 6 రూపాయలకే 20 లీటర్ల స్వచ్ఛమైన మంచినీటిని గ్రామస్తులకు అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.




# సంస్కృతి,సాంప్రదాయలను కాపాడుకోవాలి

- ఘనంగా ఉగాది వేడుకలు పాల్గొన్న మంత్రి కొల్లు,కృష్ణాజిల్లా కలెక్టర్ డికే బాలాజీ.

మచిలీపట్నం మార్చి,20,(మనం న్యూస్)ః భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, పరమత సహనం పాటిస్తూ వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం నగరంలోని బచ్చుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం లో జిల్లా యంత్రాంగం తరపున దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పాల్గొని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ డిఆర్ఓ చంద్రశేఖర రావులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రజలందరికీ నూన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. మనకు గొప్ప చరిత్ర ఉందని, పంచాంగం చూస్తే పూర్వకాలంలో ఎప్పుడు ఏమి జరుగుతుందో, వర్షాలు ఎప్పుడు పడతాయి, కరువు, అనావృష్టి పరిస్థితులను ఋషి పుంగవులు తయారుచేసిన పంచాంగం ద్వారా తెలుసుకునే వారమన్నారు. ఆ ప్రకారం మహారాజులు ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుండేదన్నారు. ప్రస్తుత నాగరికత ప్రపంచంలో శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెంది ఇలాంటి విపత్తుల పరిస్థితులను అధిగమించడం జరుగుతుందన్నారు. సర్వ మతాలను గౌరవించడం సనాతన ధర్మం, భారతీయ సంప్రదాయం అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారన్నారు. అలాగే గతంలో క్రైస్తవ మైనారిటీలకు కూడా ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించామన్నారు. మన రాష్ట్రం లౌకిక రాష్ట్రమని పరమత సహనం పాటిస్తూ వారి సాంప్రదాయాలను కూడా గౌరవించుకుంటున్నామన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో ఏమి జరిగిందో అందరికీ తెలుసన్నారు. ధర్మాన్ని కాపాడుకునే దిశలో ప్రతి ఒక్కరు ముం దడుగు వేయాలన్నారు. రాష్ట్రంలో చక్కటి అభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చే 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆ దేవుని ఆశీస్సులతో పూర్తవుతుందన్నారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణం పనులు కూడా పూర్తవుతాయన్నారు. బందరు ఓడరేవు నిర్మాణం కూడా ప్రారంభించుకునే అవకాశం ఉందన్నారు. తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. వచ్చే ఉగాది పండుగ నాటికి ఎన్నో మంచి కార్యక్రమాలు చేసుకుందామన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తు తరాలకు సరైనదారి చూపాలన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ అందరికీ మొదటగా ఉగాది శుభాకాంక్షలు చెబుతున్నానన్నారు. ఉగాది అంటే కొత్త సంవత్సరం మొదటి రోజని, మనం గతంలో ఏమి నేర్చుకున్నాము అందులో మంచిని తీసుకుని భవిష్యత్తులో కూడా మంచిగా మనందరం ఎదుగుతూ మన చుట్టూ సమాజంలో ప్రతి ఒక్కరినీ కూడా ఎదిగే దానికి



తోడ్పాటు అందించాలన్నారు. అంతేకాకుండా ఉగాది పచ్చడిలో తీపి చేదు కలయికని అదే విధంగా జీవితంలో కూడా ఆ రెండు ఉంటాయన్నారు. ఆ రెండింటిని మనం సమానంగా అంగీకరించాలని మంచి జరిగితే అహంకారం అహంకారానికి లోను కాకుండా విపత్తులు వస్తే కుంగిపోకుండా ముందుకు సాగాలన్నారు అన్ని చెడు కార్యాలు కార్యాలు కార్యాలు పరాభవం చెందాలని మంచి అంత విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు ప్రతి సంవత్సరం మనం ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణం లో రాష్ట్రము దేశంభవిష్యత్తు ఎలా ఉంటుందో వివరిస్తారన్నారు దానికి అనుగుణంగా పాలకులు నడుచుకుంటారన్నారు రాష్ట్రంలో ఇప్పుడే బాగా అభివృద్ధి చెందుతూ ఉందన్నారు ముఖ్యంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెంది అందరికీ ఉద్యోగ అవకాశాలు రావాలన్నారు రాజధాని అమరావతి పోలవరం ప్రాజెక్టు త్వరగా నిర్మాణం పూర్తి కావాలన్నారు తద్వారా ప్రజలకు రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు సుభిక్షంగా ఉంటుందని తొలుత విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పరాభవ నామ సం వత్సరం ఉగాది అంటే అందులో పరాభవం అంటే అందరూ అనుకున్నట్లుగా అవమానం కాదని హర అంటే ఆదిపరాశక్తి దివ్య శక్తి అమ్మవారు పేరనీ, భవ అంటే శివుని పేరనీ పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహంతో ఈ సంవత్సరం రాజుగా గురువు బృహస్పతి ఉండటంతో అంతా మంచి జరుగుతుందన్నారు.మంత్రిగా కుజుడు, సైన్యాధిపతిగా చంద్రుడు, ధాన్యాధిపతిగా బుధుడు రస ఆధ్యాధిపతిగా సూర్యుడు, సస్య నీరసాధిపతిగా శుక్రుడు ఉన్నారన్నారు. ఈ సంవత్సరం 9 నవగ్రహాలలో ఆరు గ్రహాలు శుభగ్రహాలుగా ఉన్నాయన్నారు.దేశంలో అందరూ సుఖశాంతులతో ఉండే అవకాశం ఉందన్నారు. అందరూ అగ్నిదేవుని ఉపాసన చేస్తే సంతోషంగా ఉంటారన్నారు.వచ్చే జూన్ రెండవ తేదీ నుండి 13వ తేదీ వరకు యమునా నదికి పుష్కరాలు వస్తాయన్నారు.మన దేశంపై శత్రుదేశాల దాడి చేసే అవకాశం లేదన్నారు. శత్రుదేశాలతో ఎలాంటి ప్రమాదము లేదని చంద్రుడు సైన్యాధిపతిగా ఉండి నివారిస్తారన్నారు. అయితే భూకంపాలు గాని వరదలు గాని వచ్చే పరిస్థితి ఉందనీ, కొన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు వచ్చే జనవరి 2027 ఫిబ్రవరి మార్చి మాసాలలో బంగారు వెండి మార్కెట్ ధరలు షేర్ మార్కెట్ ధరలు పెరుగుతూ తగ్గుతూ ఉం టాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉంటారన్నారు. కార్మికులు కర్షకులకు మంచి కాలం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులలో జూలై .నుండి.అక్టోబర్ మాసం వరకు ప్రతికూల పవనాలు వీచే అవకాశం ఉందని ఇబ్బందులు ఉంటాయన్నారు. వాటిని ఆకలింపు చేసుకుని ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు నడవాలన్నారు.కొంత రాజకీయ అనిచ్చితి ఉంటుందన్నారు రకరకాల స్కాములు బయటపడతాయన్నారు. నిత్య యోగులుగా ఉండాలన్నారు.ప్రజలు ధార్మికమైన ప్రవర్తనతో తమకు తాము రక్షించుకోవాలన్నారు.కష్టాల్లో ఉన్న వారికి అవసరమైన సహకారం అందించాలన్నారు. ప్రజలందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలన్నారు.అనంతరం వేడుకలకు విచ్చేసిన అతిధులు, ప్రముఖులకు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. తదుపరి ఆహూతులైన అందరికీ ఉగాది పచ్చడి వితరణ చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అతిధులు. ప్రముఖులకు ఘనంగా సత్కారం జరిగింది అనంతరం దేవాదాయ శాఖలో విశిష్టంగా సేవలు అందించిన 10 మంది వేద పండితులు, అర్చక స్వాములకు 10,116 రూపాయలు నగదు పురస్కారంతో పాటు, శాలువా, పండ్లు నూతన వస్త్రాలతో మంత్రి, జిల్లా కలెక్టర్, ప్రముఖులు ఘనంగా సత్కరించారు. తదనంతరం యోగా గురువులు కవి పుంగవులు ముదిగొండ శాస్త్రి నేతృత్వంలో కవులు రచయితలు చింతలపాటి మురళీకృష్ణ మేరీకృ పాబాయి, వోలేటి ఉమా సరస్వతి, వక్కలంక రామకృష్ణ, సింహాద్రి పద్మ, బత్తిన అగస్తీశ్వర రావులతో కలిసి నిర్వహించిన కవి సమ్మేళనం అందరిని ఆకట్టుకుంది. అలాగే చిన్నారి విద్యార్థినులతో ఏర్పాటు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. తదుపరి కవులను, సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను అతిధులు, ప్రముఖులు అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, మచిలీపట్నం ఆర్డిఓ సాంబశివరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణి కుమార్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంస్థ డైరెక్టర్ హసీం బేగ్, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు, ఉగాది వేడుకలలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక నాయకులు వెంకటస్వామి, పుల్లయ్య పలువురు దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లింలకు తక్షణం గ్యాస్ డోర్ డెలివరీ చేయాలి



• **మహ్మద్ అల్తాఫ్ బాబా**

ఇబ్రహీంపట్నం, మార్చి 20, (మనం న్యూస్): కొండపల్లి పరిసర ప్రాంతాల్లో గ్యాస్ కంపెనీలు ఉన్నా రంజాన్ పండుగ సందర్భంగా గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ లు ఇవ్వకపోవడం ధర్మార్థమైన చర్య అని అహలే సున్నత్ జమాత్ కన్వీనర్ మహ్మద్ అల్తాఫ్ బాబా అన్నారు. కొండపల్లి షా బుఖారి బాబా ఆస్థానంలో గ్యాస్ వినియోగదారుల ఇబ్బందులపై శుక్రవారం ఆయన మాట్లాడారు. రంజాన్ మాసంలో నిత్యం ఏదో వంటకాలకు గ్యాస్ అవసరమైతే బుక్ చేసినా గంటల తరబడి క్యూలో నిలబడి డెలివరీ స్లిప్పు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. ఈ పరిణామాలతో గ్యాస్ వినియోగదారులు సైతం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొండపల్లి ప్రజలు ఇబ్బంది పడటం దురదృష్టకరమన్నారు. ముఖ్యంగా గ్యాస్ కంపెనీలకు హజరత్ గాలిబ్ షహీద్ దర్గా 44, 45 సర్వే నెంబర్లు 150 ఎకరాలు అప్పట్లో ఇవ్వడం జరిగిందని, మైనార్టీ భూములు తీసుకొని మైనార్టీల పండగలకు గ్యాస్ సిలిండర్లు కోసం క్యూలో వేచి ఉంచడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కొండపల్లి గ్యాస్ కంపెనీలో ఏదైనా ప్రమాదం జరిగితే పరిసర ప్రాంతాలన్నీ బూడిద అయ్యే అవకాశాలు ఉన్నాయని, పరిస్థితులు తీవ్రంగా ఉంటే ప్రజల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఇలాంటి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు గ్యాస్ ఉచితంగా ఇవ్వాల్సిన ఆవశ్యకత గ్యాస్ కంపెనీలపై ఉందని తెలిపారు. కొండపల్లిలో ఉన్న గ్యాస్ కంపెనీలు కొండపల్లి ముస్లింలకు, ప్రజలకు ఉచితంగా ఇవ్వాల్సింది పోయి, రంజాన్ నెల ఉపవాసంలో ఉన్న ముస్లింలు ఎండలో గ్యాస్ కోసం గంటల తరబడి క్యూలో నిలబడటంతో ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఇప్పటికే గ్యాస్ డెలివరీ ఇంటికి వచ్చే పరిస్థితికి గ్యాస్ కంపెనీలు స్వస్తి పలికాయని ప్రతి ఒక్కరూ కంపెనీ వద్దకు వెళ్లి తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలలో ఎటువంటి అదనపు చెల్లింపులు లేకుండా, మరి ముఖ్యంగా పండుగలను పురస్కరించుకొని బుక్ చేసుకున్న అర్హులందరికీ వెంటనే గ్యాస్ డెలివరీ అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం
# సోదరులకు శుభాకాంక్షలు

• **కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



విజయవాడ,మార్చి, 20,(మనం న్యూస్): ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం అనేది విశ్వాసం, నియమశీలత, త్యాగం, కరుణ వంటి మహోన్నత విలువలను మన జీవన విధానంలో ప్రతిబింబించే ఆధ్యాత్మిక యాత్ర అని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు మనస్సును పరిశుభ్రం చేయడమే కాకుండా, అవసరంలో ఉన్నవారి పట్ల సానుభూతి కలిగించే గొప్ప సాధనమని అన్నారు.సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవం మరింత బలపడేలా ముస్లిం సోదరులు దానధర్మాలు, సేవా కార్యక్రమాల ద్వారా రంజాన్ యొక్క నిజమైన స్ఫూర్తిని చాటి చెబుతారని పేర్కొన్నారు. ఈ పవిత్ర సందర్భంలో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రతి హృదయంలో శాంతి నిండాలని, సమాజంలో సౌభ్రాతృత్వం చిరస్థాయిగా నెలకొనాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విశ్వాసం మనకు దారి చూపుతుంది దయ మనలను కలుపుతుంది సేవ మన సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది - ఇదే రంజాన్ సందేశం అని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

# మాది రైతు పక్షపాత ప్రభుత్వం

**తెదేపా నేత జంపాల**



ఇబ్రహీంపట్నం, మార్చి 20, (మనం న్యూస్): మాది రైతు పక్షపాత ప్రభుత్వం అని, అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న రైతులను తప్పకుండా ఆదుకుంటామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, మరియు జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్-చార్జ్ అక్కల గాంధీ తెలిపారు. మండల పరిధిలోని కొటికలపూడిలో ఈదురుగాలులు, అకాల వర్షం వల్ల నష్టపోయిన మొక్కజొన్న పంటను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి కూటమి నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తెలిపారు: కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రైతుకి పెట్టుబడి సాయం కింద ప్రతి ఏటా రూ.20,000 అందిస్తుందని. గతంలో రైతులు ధాన్యాన్ని మిల్లులకు తరలించి, మిల్లర్లు, అధికారులు, నాయకుల చుట్టూ డబ్బులు కోసం నెలల తరబడి తిరిగేవారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోందని పేర్కొన్నారు. రైతు పక్షపాతి అని చెప్పడానికి ఇదే నిదర్శనం అని చెప్పారు. అలాగే ప్రభుత్వం సబ్సిడీ పై ఆధునిక యంత్రాలను అందిస్తుందని, ఏఐ టెక్నాలజీ సహాయంతో ఏ పంటకు డిమాండ్ ఉంటే ఆ పంటను సాగు చేయించగలిగే విధంగా ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అధికారుల ద్వారా ఎన్యుమరేషన్ చేయించి పరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తోందని తెలియజేశారు.

### ఎంపీ, ఎమ్మెల్యేలను విమర్శించే అర్హత జోగికి లేదు : జంపాల

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అభిప్రాయపడ్డారు: ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి జోగి రమేష్ కు లేదని. గత ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు రాష్ట్ర ప్రజలకు తెలిసిందే. ఇప్పుడు రైతులపై విమర్శలు చేయడం, అవినీతి విషయాలను మాత్రమే చెప్పడం జరిగింది. 2.85 లక్షల మెజారిటీతో గెలిచిన ఎంపీ కేశినేని చిన్ని, మైలవరం నియోజకవర్గంలో రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశారని, కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. కొండపల్లి - ఈలప్రోలు మార్గంలో అండర్ బ్రిడ్జ్, మచిలీపట్నం వరకు 65వ నంబర్ జాతీయ రహదారి, కొండపల్లి నుంచి విజయవాడ వరకు రైలు మార్గంలో డ్రైనేజీ, హైవే వద్ద సర్వీస్ రోడ్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. జోగి రమేష్కు అభివృద్ధి అంటే తెలియదు, అవినీతి మాత్రమే తెలుసు, ఆయన అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు. పెడన నియోజకవర్గంలో రైతుల భూములను కొట్టేయడం, ఉద్యోగాలు, బదిలీలు ఇచ్చే బరుకు డబ్బుల వసూలు వంటి విషయాలు వెలుగులోకి వస్తున్నాయని జంపాల సీతారామయ్య అన్నారు. ఒకసారి రాజశేఖర్ రెడ్డి గాలిలో, రెండోసారి జగన్మోహన్ రెడ్డి గాలిలో జోగి ఎమ్మెల్యేగా గెలిచాడు, కానీ ఆయన వీరుడేమీ కాదు. గ్రామ స్థాయిలోనే ఆయన స్థానం ఉందని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన జోగి గత ఎన్నికల్లో పెడనలో పోటీ చేయలేక పెనమలూరు పారిపోయారని పేర్కొన్నారు. జంపాల సీతారామయ్య సవాల్ విసరారు: జోగికి దమ్ము ఉంటే, వచ్చే ఎన్నికల్లో పెడన నుంచి మళ్లీ పోటీ చేయాలి. పెడన నియోజకవర్గంలో జోగి అభివృద్ధి, అవినీతిపై బహిరంగ చర్చకు టీడీపీ సిద్ధంగా ఉంది. జోగి సిద్ధమేనా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: టీడీపీ మండల అధ్యక్షుడు పేద్దర రవి, కొటికలపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు అర్జా సుధాకర్, మాజీ సర్పంచ్ మల్నీడి రామారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాగి చిన వెంకటేశ్వరరావు, యెడ్లూరి పూర్ణచంద్రరావు, కొండపల్లి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు మహబూబ్ సుభాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ కుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి వై.రజిని తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల పాత్రికేయుడు పూర్ణ



• **పూర్ణ మరణం తీరని లోటు**
• **జర్నలిస్ట్ పూర్ణ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

విజయవాడ,మార్చి, 20,(మనం ప్రతినిధి): పాత్రికేయ వృత్తి లో మూడు దశాబ్దాల కాలం నిబద్ధతతో సేవలు అందించి ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరిస్తూ హుషారుగా గడిపిన కె.పూర్ణ చంద్రరావు (పూర్ణ)అకాల మరణం కలచివేసిందని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేస్తున్నాని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. ప్రముఖ ఛానల్లో పనిచేస్తూ అనారోగ్యం తో బాధపడుతూ తుది శ్వాస విడిచిన కీసంనేని పూర్ణ చంద్రరావు భౌతిక కాయాన్ని పటమటలంక లోని అయన నివాసం జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించి నివాళులు అర్పించారు . పూర్ణ పాత్రికేయ వృత్తి లో చురుకు గా పనిచేసేవారని అందరితో కలుపుగోలు తనం తో వ్యవహరిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు.ఆయన అకాల మరణం తీరని లోటుగా భావిస్తున్నారు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



ఉయ్యూరు, మార్చి 20 (మనం న్యూస్): భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలు క్లైములు వెంటనే ఇవ్వాలని కోరుతూ కృష్ణాజిల్లా వ్యాప్తంగా బైక్ యాత్రలో భాగంగా ఉయ్యూరు పట్టణం లోశుక్రవారం బైక్ యాత్రచేపట్టారు ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పెదబాబు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. ప్రభుత్వాలు సంక్షేమ క్లైములు ఆపాంతంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఆపి వేయడంతో కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు స్పందించి బిల్డింగ్ సంక్షేమ బోర్డును పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఇస్మాయిల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. శివ నాగేంద్ర సిఐటియు మండల కన్వీనర్ బి రాజేష్ నెమ్మది గోపాల్ పడాల లక్ష్మణరావు తాపీ మేస్త్రీలు సన్యాసినాయుడు చిన్నమనాయుడు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలు



విజయవాడ తూర్పు మార్చి 20,( మనం న్యూస్ ): పరాభవ నామ సంవత్సరం. పట్టుపంచె, లాల్చీ లు ధరించి అచ్చ తెలుగు సంప్రదాయ వస్త్రాలతో ఉగాది వేడుకల్లో పాల్గొన్న. బిజెపి ఎపి అధ్యక్షులు పివియన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, బిజెపి రాష్ట్ర కార్యాలయం ఇంఛార్జి, బార్ కౌన్సిల్ సభ్యులు ఉప్పులపాటి శ్రీ నివాస్ రాజు,ప్రోగ్రాం కోఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా ఇతర నేతలు తులసి పూజ, గో పూజ, గ్రామ దేవత ఆరాధన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న పివిఎన్ మాధవ్ పంచాంగ శ్రవణం చేసిన శివరామ యజ్ఞనారాయణ శర్మ ఈ యేడాది రాశులు, ఫలితాల పై పండితుల పంచాంగ శ్రవణం.ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ రాణించిన వారిని సన్మానించిన బిజెపి మాధవ్ మాట్లాడుతూ.పరాభవనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.భారతదేశానికి సంబంధించిన ఏ అంశాన్ని మనం మాట్లాడినా కూడా అంతే గొప్పగా మనం అభివర్ణిస్తాం.'పండుగల్లేనిదే గడప దాటని వాడు, పంచభక్ష్యాలు కంచాన ఉన్నా గోంగూరకే గుటకలేసేవాడు ఎవడయ్యా వాడు ఎవడు వాడు ఇంకెవడు తెలుగువాడు' అని శ్రీ నారాయణ రెడ్డి చెప్పారు. మన భాష కన్నా పరభాష గొప్పదని భావించువాడు.తన భాష కన్నా పరభాష మాట్లాడుట గొప్పదని రంకె వేయువాడు ఎవడయ్యా వాడు ఎవడు వాడు అంటే దురదృష్టం తెలుగువాడు అన్నట్లుగా మనమందరం కూడా మన భాష గొప్పదని భావించం.మారుతున్న విలువలు ఎందుకు భావించము అంటే అది మన ఇంట్లోనే ప్రారంభమవుతుంది.

మన అమ్మ నాన్నని మనం మమ్మీ డాడీ అని పిలవడంలో ఆనందాన్ని పొందుతాం. మన చుట్టుపక్కల ఉండే మన యొక్క బంధువులందరినీ అంకుల్ ఆంటీ అని పిలవడానికి ఇష్టపడతాం. ఆప్యాయత, అనురాగానికి మారురూపమైన అత్యంత అద్భుతమైన నామాలు అమ్మ, నాన్న, అత్తయ్య, బాబాయ్, పెద్దనాన్న, పెద్దమ్మ - ఇటువంటి పిలుపులు ఇవాళ మృగ్యమైపోతున్నాయి,మనం వాటిని ఆస్వాదించలేకపోతున్నాం.అలాగే ఆంగ్ల భాష నేర్చుకోవడం ద్వారానే గొప్పవాళ్ళం అనే అభిప్రాయం మనలో బలపడింది.

దీంతో పాటు మనకున్న అన్ని ఆచారాలు కూడా తక్కువే అనే అభిప్రాయం కూడా మనలో కలుగుతోంది.పంచాంగం యొక్క ప్రాముఖ్యత ఒక్కసారి ఉగాది రోజు మనది అనుకునే అన్ని అంశాలు ఎంత గొప్పవి అనే అంశాన్ని మనకు తెలియజేసే విధంగా పంచాంగ శ్రవణం ఉంటుంది.పంచాంగం అంటే ఐదు అంగాలకు సంబంధించిన కాలాన్ని గణన చేసే (లెక్క చేసే) ఒక వ్యవస్థ. ఇటువంటి అద్భుతమైన వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా లేదు. భారతీయులకు సమయపాలన లేదనేది ఒక అపో ఉంది అని, నిజానికి కాలానికి అనుగుణంగా గడియలు, విఘడియలను చూసి ముహూర్తాల ప్రకారం పనులు చేసే గొప్ప సంస్కృతి మనది . బ్రిటిష్ వారి ప్రభావం వల్ల మన సంస్కృతిని మనం తక్కువ చేసుకుంటున్నాం. కోల్పోయిన భారతీయతను, ఆత్మగౌరవాన్ని తిరిగి ప్రతిష్టించడానికే మన సంస్థలు ఆవిర్భవించాయి. భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, అది భారతీయ సంస్కృతిని పునఃప్రతిష్టించే వేదిక. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి నేటికి వంద వసంతాలు (శతాబ్ది) పూర్తవుతున్నాయి ఆర్ఎస్ఎస్ స్థాపకులైన డాక్టర్ హెడ్గేవార్ ఉగాది రోజే జన్మించారు దేశంలో ఐకమత్యం, శక్తి, ఆత్మగౌరవాన్ని నింపడానికే ఆయన శాఖా తంత్రాన్ని ప్రవేశపెట్టారు 'నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు సాగాలి. మనం పరాభవ నామ సంవత్సరంలోకి అడుగుపెట్టాం.చాలా మందికి ఈ సంవత్సరం కేవలం ఒక సంవత్సరం మాత్రమే కాదు, ఇది ఒక ప్రారంభం. 'పరా' అంటే చాలా మంది ఏదో అవమానాల సంవత్సరంగా భావిస్తారు, ఇది పరాశక్తికి సంబంధించిన 'పరా', పరాత్పరుడికి సంబంధించిన 'పరా'. ఆ విధంగా దిగ్విజయంగా ఉండే విధంగా ఈ ప్రయత్నం జరుగుతోంది.అలాగే 'భవ' అంటే శుభములు కలగడం. అత్యున్నతమైన శుభాలు కలిగే సంవత్సరం ఇది. 2024 నుండి ఈ దేశానికి సంబంధించిన ప్రభావం పెరిగి, రాబోయే కాలంలో భారతదేశమే ప్రపంచానికి మార్గదర్శిగా మారుతుంది.ప్రపంచం ఏ వైపు వెళ్లాలి అనే మార్గనిర్దేశం కూడా ఈ దేశమే చేస్తుంది.ప్రధాని మోడీ ఒక వైతాళికుడు పుట్టి ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో ప్రారంభమైన అనేక రకాల విజయాలను ఇవాళ ప్రపంచవ్యాప్తంగా భారతదేశం వైపు చూసేలా చేశాయి.

విదేశీయులందరూ కూడా భారతదేశం మాకు మార్గం చెప్పాలి అనే ప్రయత్నం చేస్తున్నారు. త్వరలో మనం ప్రపంచాన్ని శాసించే దిశగా భారతదేశాన్ని చూడబోతున్నాం.మనం అన్ని దేశాలకు మార్గదర్శిగా ఉంటాం.

### గౌరవ పురస్కారాలు

ప్రధాని మోదీ చాతుర్యాన్ని ఇవాళ ప్రపంచమంతా కొనియాడుతోంది.సుమారు 38 దేశాలు తమ దేశ అత్యున్నత పురస్కారాలను ఆయనకు అందించాయి. ఇది మన దేశానికి గర్వకారణం.మన పండుగలు, మన సంస్కృతి, సంప్రదాయాలు పట్ల మనం అభిమానం పెంచుకోవాలి.స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయడం అలవాటుగా మార్చుకోవాలి.మీడియా తో సహా ఏడు రంగాలవారికి సన్మానం చేశారు

1.తెలుగు అధ్యాపకులు సుబ్బారావు
2.ప్రసాద్ ఎబిఎన్ పాత్రికేయులు
3.దళిత పురోహితులు రామదాసు
4.నర్సు రాజేశ్వరి
5.సేంద్రీయ వ్యవసాయ రైతు సంబిరెడ్డి
6.చేనత కార్మికుడు కొలను కృష్ణ
7.ఎక్స్ ఆర్మీ మధుసూదన్ రావు లను మాధవ్ చేతులు మీదుగా సన్మానించారు

అనంతరం ముత్యాలమ్మ అమ్మవారి కీ సారెను మాధవ్ కాలినడకన వెళ్లి అమ్మవారి కీ సమర్పించారు

## పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ కావాలా..

**91549 70454 నంబరుకు కాల్ చేయండి**

**- ప్రయోజనాలతో పాటు పూర్తివివరాలు తెలుసుకోండి**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

(విజయవాడ,మనం న్యూస్): జిల్లాలో ఎవరికైనా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ కావాలనుకుంటే కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) నంబరుకు కాల్ చేయొచ్చని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గృహాలు, హోటళ్లు, పారిశ్రామిక యూనిట్లు తదితరాలకు సురక్షితమైన, నిరంతర గ్యాస్ సరఫరా అందించేలా పీఎన్జీ కనెక్షన్లకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకోవచ్చన్నారు. పీఎన్జీ ప్రయోజనాలతో పాటు పూర్తి వివరాలను ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న సిబ్బంది వివరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్లో జిల్లాలోని గ్యాస్ సరఫరా స్థితిగతులు, భవిష్యత్తు కార్యాచరణ తదితరాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి పౌర సరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబు దారీతనంతో సరఫరా వ్యవస్థను కొనసాగించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. సీఎం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎక్కడా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దన్నారు. పీఎన్జీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలు సుస్థిర భవిష్యత్తు ఇంధన భద్రతకు సోపానాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం ఇవ్వండి

**అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వైసిపి బృందం.**

**రైతులను పరామర్శించిన డాక్టర్ జగన్మోహనరావు..**




నందిగామ,మార్చి,20,(మనం న్యూస్): నందిగామ మండలం లోని చందాపురం, కేతవీరునిపాడు, కంచల, ఐతవరం, కీసర గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల వలన నష్టపోయిన మొక్కజొన్న, అరటి, బొప్పాయి పంట పొలాలను మాజీ శాసనసభలో డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, రైతులు గ్రామస్తులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను ప్రభుత్వ అధికారులు ఇప్పటి వరకు పరిశీలించలేదని, పంట నష్టంకూడా అంచనా వేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఫసల్ బీమా యోజన నమోదులో వ్యవసాయ, ఉద్యానవన అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వలన, వారి అలసత్వం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పంట నష్టాల నివేదికలు



**- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**- అకాల వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం**

**- క్షేత్రస్థాయిలోనే వ్యవసాయ, ఉద్యాన అధికారులు**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ, మార్చి, 20,మనం న్యూస్: అకాల వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. వ్యవసాయ, ఉద్యాన తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉన్నారని, వివిధ పంటలకు సంబంధించి పారదర్శకంగా పంట నష్టాలను అంచనా వేయడం జరుగుతోందని.. తుది నివేదికల ఆధారంగా పరిహారం అందుతుందని, అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అకాల వర్షాలు వ్యవసాయ, ఉద్యాన పంటలకు కలిగించిన నష్టంపై శుక్రవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. అకాల వర్షాలు, గాలులు, వడగళ్ళ వల్ల వివిధ పంటలకు జరిగిన నష్టాల వివరాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలు, గాలుల వల్ల వరి, మొక్కజొన్నతో పాటు స్వల్పంగా జొన్న, మినుము పంటలకు నష్టం వాటిల్లిందని, అదేవిధంగా అరటి, బొప్పాయి పంటలు కూడా కొన్నిచోట్ల దెబ్బతిన్నాయన్నారు. తుది నివేదికల ఆధారంగా నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా వివిధ పంటలకు సంబంధించి క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు చేసే సూచనలను అన్నదాతలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## పన్ను బకాయిదారులకు వడ్డీలో 50 శాతం భారీ రాయితీ

మంగళగిరి,మార్చి,20,మనం న్యూస్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని గృహ మరియు ఖాళీ స్థలాల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం ఆఫర్ ప్రకటించిందనీ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎం టి ఎం సి కమిషనర్ ఎస్. అలీమ్ భాష తెలిపారు.దీర్ఘకాలంగా పేరుకుపోయిన పన్ను బకాయిలపై భారీ వడ్డీ మినహాయింపును కల్పిస్తూ జి.ఓ.యం.యస్. నెం. 58 ద్వారా కీలక ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ పథకం ప్రకారం పాత బకాయిలను ఒకేసారి ఏకమొత్తంగా చెల్లించే పన్ను చెల్లింపుదారులకు, వారు చెల్లించాల్సిన వడ్డీ మొత్తంలో 50 శాతం రాయితీ లభిస్తుందనీ..ఈ ప్రత్యేక అవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు ఈనెల 31వ తేదీ లోపు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. గడువు ముగిసిన తర్వాత ఈ రాయితీ వర్తించదని, కావున నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలందరూ త్వరితగతిన స్పందించి తమ బకాయిలను చెల్లించాలని కమిషనర్ కోరారు. నగర అభివృద్ధికి సహకరించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న ఈ వడ్డీ రాయితీ ప్రయోజనాన్ని పొంది ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పంట కాల్వలో వ్యర్థాలు తొలగించాలి

## ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్ వద్ద రైతులు ఆందోళన

**తాడేపల్లి,మార్చి,20,(మనం న్యూస్):** గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వద్ద 10 గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర రత్న స్కీమ్ రైతుల కోసం అప్పటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి నిర్మించారని సుమారు 3000 ఎకరాల పంటకు ఈ నీరు అందుతుందని. కానీ ఈరోజు ఈ పంట కాలువ లో మురుగునీరు వ్యర్థ పదార్థాలు కలుపుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని పైగా పంట కాళ్ళ మీద మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అధికారులు సులభ కాంప్లెక్స్ లు నిర్మిస్తున్నారు. ఆ వ్యర్థాలన్నీ పంట కాలవలో కలిస్తే పంటకు నష్టం వాటిల్లుతుందని అధికారులు స్పందించి నిర్మాణాలను ఆపివేయాలని లేదంటే పెద్ద ఎత్తున రైతులందరూ ధర్నా చేస్తామని అధికారులకు హెచ్చరించారు స్థానిక ఎమ్మెల్యే,మంత్రి నారా లోకేష్









గతంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థని ఈ ప్రాంతంలో నిర్మిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాలు అవుతున్న దాని గురించి పట్టించుకోవటం లేదని దానిపై వెంటనే స్పందించి ఇలాంటి నిర్మాణాలను అధికారులతో చెప్పే ఆపాలని లేదంటే భారీ ఎత్తున ధర్నా చేస్తామని తెలిపారు.

# బహుముఖ ప్రజ్ఞ గుప్తా సొంతం



**గాంధీనగర్ మార్చ్ 20 మనం న్యూస్:** వాసవి క్లబ్బుల అంతర్జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన వారిలో బహుముఖ ప్రజ్ఞావంతుడు గా సేవలందించిన వేముల హజరత్తయ్య గుప్తా ధన్యుడని, ఎంతోమందికి మార్గ నిర్దేశం చేస్తున్న నిగర్వి, స్నేహశీలి అని జిల్లా 203 గవర్నర్ మాజేటి హరిప్రసాద్ అన్నారు. హనుమాన్ పేట , కృష్ణతేజ ఫంక్షన్ హాలులో వాసవి క్లబ్ విజయవాడ పెరల్స్ ఉగాది వేడుకలు మహిళా దినోత్సవ సంబరాలు పంచాంగ శ్రవణం, ఆట పాటలతో సందడి చేస్తూ, వివిధ రంగాలలో ఖ్యాతి పొందిన మహిళలను కూడా సత్కరించి, ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక వేత్త డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా ఉగాది పురస్కారం అందజేశారు. సభకి మామిడి భవాని అధ్యక్షత వహించగా, కార్యదర్శి సూర్య లక్ష్మీ కుమారి స్వాగతం పలుకగా, జిల్లా కోశాధికారి కేశవ రామారావు నిర్వహించగా రీజియన్ చైర్పర్సన్ ఎన్ వి సుబ్బారావు సేవాకార్యక్రమాలు పర్యవేక్షించగా , షర్మిల,బ్రాహ్మణి,నేరెళ్ల లక్ష్మి,కమల, విశాలాక్షి,పావని తదితర మహిళలను సత్కరించారు. కోశాధికారి అరుంధతి వందన సమర్పణ చేసారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకుల మన్ననలు అందుకున్నాయి

# గ్యాస్ ఏజెన్సీలను ఆకస్మిక తనికి చేసిన తహశీల్దార్



**తాడేపల్లి,మార్చి, 20,(మనం న్యూస్):** ఉండవల్లి, తాడేపల్లి, వడ్డేశ్వరంలో గల ఎల్పీజీ గ్యాస్ గోడౌన్ లను తహశీల్దారు తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఆన్లైన్ గ్యాస్ బుకింగ్ నమోదు లను, అందజేసే విధానం ను, ఫిజికల్ గా ఉన్న సిలిండర్ లను పరిశీలించారు. దయ చేసి ప్రజలు అందరూ కూడా గ్యాస్ బుక్ చేసుకొని గ్యాస్ సిలిండర్ ఇంటికి డెలివరీ చేసిన తరువాత మాత్రమే కార్మికులు అందుబాటులో లేకపోవడంతో అందించడాని కి ఓటిపి చెప్పండి. ముందుగా అడిగినా చెప్పవద్దు. ప్రజలు భయంతో సిలిండర్ అయి పోయిన వెంటనే అందరూ ఒక్కసారిగా బుక్ చేసుకోవడం వలన అందించడం లో ఆలస్యం అవుతోంది. కావున మీ అవసరాన్ని, వెసులుబాటు ను బట్టి బుక్ చేసు కోవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. సింగిల్ సిలిండర్ ఉండి గ్యాస్ అయి పోతే బుక్ చేసుకున్న వెంటనే సరఫరా చేయడం జరుగుతుంది. మీరు గ్యాస్ గోడౌన్ దగ్గరకు వెళ్లినా కూడా మీకు సిలిండర్ వెంటనే ఇవ్వడం జరుగుతుంది అని తెలిపిన తహశీల్దార్. ఈ తనిఖీలు తహసీల్దారు తో పాటు సీఎస్డీటీ, మంగళగిరి వారు కూడా పాల్గొన్నారు.

# ఏబీఎన్ పూర్ణ మృతి జర్నలిజానికి తీరని లోటు

## – మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి, మార్చి, 20,(మనం ప్రతినిధి):** జర్నలిస్టు అనే పదానికి పరిపూర్ణమైన అర్ధానికి నిలువెత్తు నిదర్శనం ఏబీఎన్ ఛానల్ ఏపీ బ్యూరో రిపోర్టర్ కేశంనేని పూర్ణచంద్రరావు. అనారోగ్య సమస్యలతో ఆకస్మికంగా మృతిచెందడం తీవ్రంగా కలచివేసింది. వృత్తిపట్ల అంకితభావం, సమాజం పట్ల ఎనలేని గౌరవం, బాధ్యత, సమస్యలపై అధ్యయం చేసే విధానం చూస్తే జర్నలిజం అంటే ఆయనకు ఎంత ప్రత్యేక అభిమానమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగుదేశంపార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా రిపోర్టింగ్ చేసే పూర్ణచంద్రరావు....తాను పనిచేసే ఛానల్ పేరునే ఇంటిపేరుగా పిలిపించుకునేంతలా సమాజంలో కీర్తిప్రతిష్టలు గడించారు. ఏబీఎన్ పూర్ణ అంటే యావత్ రాష్ట్రం మొత్తం ఒక ప్రత్యేక గౌరవం. ఇలాంటి మంచి జర్నలిస్టును కోల్పోవడం రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ తీరని లోటు. మంచి, చెడులను నిర్మోహమాటంగా చెప్పే తత్వం ఉన్న మంచి జర్నలిస్టు ఇకలేరు అనే వార్త వినడం బాధాకరం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...ఆయన మృతికి సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు, జర్నలిస్టు మిత్రులందరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా మంత్రి కొలుసు పార్థసారథి.



## పుకార్లు నమ్మొద్దు..

# ప్రజలు గ్యాస్ కోసం భయాందోళన చెందాల్సిన అవసరం లేదు

**గృహ అవసరాల గ్యాస్ పక్కదారి పట్టకుండా చర్యలు**

**వాణిజ్య అవసరాలకు ప్రాధాన్యతల ప్రకారం సరఫరా**

**ఏజెన్సీల పెండింగ్ సరఫరాలు, అనుమానిత లావాదేవీలపై నిఘా**

**ఆయిల్ కంపెనీల్లో గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయి**

**6 నుంచి 9 ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటున్నాం**

**ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ,మార్చి, 20,(మనం ప్రతినిధి):** రాష్ట్రంలో ఎక్కడా గృహ అవసరాలకు సంబంధించిన వంట గ్యాస్ కొరత లేదని, ప్రజల్లో అపోహలు, భయాందోళనలు కలిగించే వారిపై అప్రమత్తంగా ఉండాలని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజలకు సూచించారు. శుక్రవారం కానూరు సివిల్ సప్లైస్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గ్యాస్ సరఫరా వాస్తవ పరిస్థితిని అంచనావేస్తున్నామని రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను మూడు ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హెచ్పీసీఎల్ (ఐఇఔ, ఆ్కఇఔ, ఏ్కఇఔ) వంటి ప్రధాన ఆయిల్ కంపెనీలు సప్లై చేస్తున్నాయన్నారు. ప్రజల్లో నెలకొన్న అనవసర అపోహలు, భయాలను పారదోలేలా అధికారులు పని చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో కొందరు కావాలని గ్యాస్ సరఫరా విషయంలో ప్రజల్లో భయాందోళనలు కలిగించేలా మాట్లాడుతున్నారు. దీనివల్ల ప్రజలు ఆందోళనకు గురై ఎక్కువ బుకింగ్స్ జరుపుతున్నారన్నారు. గత వారం రోజుల్లో ఇలాంటి అపోహల వల్లనే అధికంగా బుకింగ్స్ జరిగాయన్నారు. సెప్టెంబర్ 14 న 5.04 లక్షల బుకింగ్స్ ఉండగా, ప్రస్తుతం అవి 2.96 లక్షలకు తగ్గాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని, ముఖ్యంగా గృహ అవసరాలకు ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా సాఫీగా గ్యాస్ సరఫరా చేస్తున్నామన్నారు. వాణిజ్య అవసరాలకు కూడా ప్రస్తుతానికి పెద్ద ఇబ్బందులేవీ లేవని, ఆస్పత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, అత్యవసర సర్వీసులకు మొదటి ప్రాధాన్యం ఇస్తూ వాణిజ్య అవసరాల గ్యాస్ ను సరఫరా చేస్తున్నామన్నారు. క్రమంగా గ్యాస్ సరఫరా మరింత మెరుగయ్యేలా ప్రణాళికాబద్ధంగా సమష్టిగా పనిచేస్తున్నామన్నారు.



# ప్రజా సౌకర్యమే నా ప్రాధాన్యత

## వియంసి స్పెషల్ ఆఫీసర్ డా. జి. లక్ష్మీశా



**(విజయవాడ,మార్చి,20,మనం ప్రతినిధి):** విజయవాడ నగరపాలక సంస్థ(వియంసి) స్పెషల్ ఆఫీసర్గా డా. జి. లక్ష్మీశా శుక్రవారం ఉదయం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్పెషల్ ఆఫీసర్ చాంబర్లో శుక్రవారం దుర్గగుడి ఆలయ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీఎంసీ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీఎంసీ స్పెషల్ ఆఫీసర్ మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనను స్పెషల్ ఆఫీసర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ నగరాన్ని సీఎం ఎప్పుడు 'గేట్ వే టు అమరావతిగా' పేర్కొంటారని , అందుకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ప్రజా సౌకర్యాలను విస్తరించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# కూల్ డ్రింక్ తాగి... కూల్ గా వెళ్ళిపోయావా నేస్తం!






**రిపోర్టర్ గా ఎదిగిన పూర్ణ**

**జీవితం ఇంకా పరిపూర్ణం కాకుండానే, 54 ఏళ్ళకే హఠాన్మరణం పొందడం...**

**భార్య, ఇద్దరు కుమార్తెలను వీడి వెళ్ళడం**

**జర్నలిస్టు మిత్రులకు, జనరల్ మిత్రులకు హఠాత్తుగా దూరం కావడం అత్యంత బాధాకరం.**

విజయవాడ, మార్చి 19 (మనం బ్యూరో) ఎబిఎన్ న్యూస్ ఛానల్ ఏపీ బ్యూరో రిపోర్టర్ పూర్ణ మృతికి సిఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే పూర్ణ అనారోగ్యంతో అందరికీ దూరమవ్వడం తనను కలిచివేస్తోందని సిఎం చంద్రబాబు అన్నారు. ఎబిఎన్ పూర్ణ పేరుతో అందరికీ సుపరిచితుడిగా, అందరికీ ఆత్మీయుడిగా ఉండే పూర్ణ మృతి విచారకమన్నారు. అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం ఆసుపత్రిలో చేరిన పూర్ణ కోలుకుంటారని తాను భావించానని, కానీ నేడు దూరమవ్వడం బాధాకరమన్నారు. ఎబిఎన్ ఛానల్ తరపున తెలుగుదేశం పార్టీ వార్తల కవరేజ్ విధులు నిర్వహించే పూర్ణ తనతో సన్నిహితంగా ఉండేవారని సిఎం గుర్తు చేసుకున్నారు. పార్టీ కార్యాలయంలో ఎప్పుడు కలిసినా ప్రజల సమస్యలు గురించి పూర్ణ నిర్మొహమాటంగా చెప్పేవారని సిఎం అన్నారు. మంచిని మంచి, చెడును చెడు అని చెప్పే మనస్తత్వం ఉన్న ఆయన.... అందరితో కలివిడిగా ఉంటూ, ఎంతో మంది స్నేహితులను సంపాదించుకున్నారన్నారు. 54 ఏళ్ల వయసులోనే పూర్ణ అందరికీ దూరమవ్వడం తీవ్ర విషాదకరమని సిఎం చంద్రబాబు అన్నారు. పూర్ణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. విజయవాడలోని పటమటలంకలో పూర్ణ మృతదేహానికి ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, మండలి బుద్ధప్రసాద్, ఎంపీ కేశినేని చిన్ని, టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, యలమంచిలి రవి, జర్నలిస్ట్ ప్రముఖులు తుది వీడ్కోలు పలికారు.ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు పి.మీరాహుస్సేన్ ఖాన్ పూర్ణ అత్మకు శాంతి కలగాలని కోరారు,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**జర్నలిస్ట్ పూర్ణ హఠాన్మరణానికి నివాళి!**

**నాకే చెడు అలవాటూ లేదు... అందుకే ఆరోగ్యంపై భయం లేదు...**

**ఆసుపత్రికి వెళ్ళాలంటే భయం... అందుకే ట్రీట్ మెంట్ పై శ్రద్ధ లేదు...**

**ఉన్నది ఒక్క థమ్స్ అప్ అలవాటు... రిపోర్టింగ్ టెన్షన్ లో ఉన్నపుడు,**

**వేడి మీద ఉన్నపుడు ఒక్క చిల్ థమ్స్ అప్...అది తాగితే కూల్!**

**కానీ, ఇంత కూల్ గా వెళ్ళిపోతావని అనుకోలేదు నేస్తం... ఏబీఎన్ పూర్ణ!**

**కేసంనేని పూర్ణచంద్రరావు అలియాస్ ఎ.బిఎన్. పూర్ణ ఇక లేడని తెలిసి...**

**అందరూ గతుక్కుమన్నారు... చురుకుగా రిపోర్టింగ్ చేసేవాడు ఇలా ఎలా అన్నారు.**

**కెమేరామెన్ గా కెరీర్ ప్రారంభించి ఎబిఎన్**

